## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శుక్రవారం పులివెందల దంతులూరు కృష్ణ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి, బాలగంగాధర్, మోహన్, భీమారెడ్డి, గంగాధర్, వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేక్ కటింగ్ నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులు, నిరాశ్రయులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమ సిబ్బంది దంతులూరు కృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, అన్నదానం చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో వీరరాజు తనిఖీలు



యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

యాడికి మండలం చిక్కేపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథక పనులను ఎంపీడీవో వీరరాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా మొదలైన వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణారెడ్డి, అలాగే ఉపాధి హామీ పనులకు హాజరైన కూలీలు పాల్గొన్నారు

## రేపు మోడల్ స్కూల్ లో ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష



యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

యాడికి మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. రేపు ఆదివారం (ఏప్రిల్ 12) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. ఉషా తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారి చిన్న పెద్దన్న మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కనీసం ఒక గంట ముందుగానే, అంటే ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని, సమయపాలన పాటిస్తూ పరీక్షా నియమాలు, నిబంధనలు పూర్తిగా అనుసరించాలని తెలిపారు. పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఉషా స్పష్టం చేశారు.

## మాజీ సర్పంచ్‌కు సన్మానము



యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ )

గ్రామాభివృద్ధికి ఐదేళ్లపాటు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన రాయలచెరువు గ్రామ మాజీ సర్పంచ్ తలారి అరుణ నాగేష్ ను రామరాజుపల్లె యువత సంఘం ఘనంగా సన్మానించింది. గ్రామాభివృద్ధికి తీసుకువచ్చిన పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చేసిన కృషిని గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యువత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజుపల్లె యూత్ సభ్యులు పాల్గొన్నారు

## పెద్ద పప్పూరులో ఫ్రైడే డ్రైడే




యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్ద పప్పూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని వైద్య అధికారులు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతి, డాక్టర్ గీతా ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సచివాలయం 1 పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు.

ప్రతి ఇంటిలోని నీటి తొట్లను శుభ్రంగా కడిగి ఒక గంట ఆరబెట్టిన తర్వాతే నీరు నింపుకోవాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలు, పాత టైర్లు, ఫ్రిజ్ వెనుక భాగంలోని బాక్స్, తాగి పడేసిన కొబ్బరికాయ బోండాలు, టీ కప్పుల్లో నీరు నిల్వ కాకూడదని స్పష్టం చేశారు. వార్డు పరిధిలో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరి రక్తపూతలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏఎన్ఎంలకు సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ రికార్డులను పరిశీలించిన అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ శివరాజుకు ఓపీలో వచ్చే రోగుల్లో కనీసం 10 శాతము మందికి రక్తపూతలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్త షహీనా తదితరులు పాల్గొన్నారు.

## సిఐ శ్రీనివాసులును సన్మానించిన టిడిపి నాయకులు



యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 6న యాడికి మండలములో నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన యాడికి సిఐ శ్రీనివాసులును స్థానిక టిడిపి నాయకులు బుధవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సీఎం సభ విజయవంతం కావడానికి పోలీస్ శాఖ చేసిన కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు ప్రధాన కారణమని అభినందించారు. సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల సలహాలు సూచనల మేరకు సిబ్బంది సహకారంతో, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ సభను విజయవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, తిరంపురం నీలకంఠ, కోడూరు నీలకంఠారెడ్డి, హాజీ పీరా, మాయకుంట్ల నారాయణస్వామి, తాంద్ర విక్రమ్, గన్నె రమేష్, సుభాన్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యాడికిలో అధికారులకు టిడిపి నేతల సన్మానం





యాడికి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని యాడికి మండలంలో విజయవంతం చేసిన అధికారులకు టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈనెల ఆరవ తేదీన తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం పలు శాఖల సమన్వయంతో సజావుగా సాగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ విజయుడులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు సన్మానం చేశారు. కార్యక్రమం విజయానికి వీరు చూపిన కృషిని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, పరిమి చరణ్, తిరంపురం నీలకంఠ, నాగమునిరెడ్డి, నరసింహ చౌదరి, మాయకుంట నారాయణస్వామి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దక్షిణ కాశీగా పేరుగాంచిన ఆధ్యాత్మిక ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని శుక్రవారం రోజున ఆమె దర్శించుకున్నారు. రాహు - కేతు దోష నివారణకు, ముఖ్యంగా రాహు-కేతు పూజ కు అత్యంత విశిష్టమైన క్షేత్రంగా ప్రసిద్ధి పొందిన, పంచ భూత లో ఒకటైన వాయు లింగేశ్వర క్షేత్రం శ్రీ కాళహస్తి క్షేత్రం.. వాయువు రూపంలో కొలువైవున్న శ్రీ కాళహస్తీశ్వర స్వామి (శివుడు) వారిని, జ్ఞాన ప్రసూనాంబికా దేవి (పార్వతి) అమ్మవారిని, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాను. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శన నిమిత్తం ఎమ్మెల్యే వెంటే ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి తదితరులు ఉన్నారు.

## ఇండోర్ స్టేడియం పూర్తి చేయాలి -- ఎస్ ఎఫ్ ఐ డిమాండ్



ఆదోని, ఏప్రిల్ 10 (అనంత ప్రభ )

ఆదోని పట్టణంలోని విట్టా కిష్టప్ప నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియంను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఈరోజు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్, శశిధర్ మాట్లాడుతూ -- 2018లో టీడీపీ ప్రభుత్వం రూ.2 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ వెనుక విట్టా కిష్టప్ప నగర్‌లో ఎన్టీఆర్ క్రీడా వికాస్ కేంద్రంగా ఈ స్టేడియంను ప్రారంభించారని చెప్పారు.

అయితే ఐదేళ్లుగా పనులు నిలిచిపోయి మొండి గోడలకే పరిమితమయ్యాయని, ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనులను పునఃప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెంటనే స్పందించి స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

లేనిపక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఇంపట్టణ జనాభా దృష్ట్యా అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలి



ఆదోని, ఏప్రిల్ 10 (అనంత ప్రభ )

పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.

సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సరఫరా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. అదనపు స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు.

పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. ఆసుపత్రిలో సీటీ, ఎంఆర్ఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పలు మండలాల ప్రజలు వస్తున్నప్పటికీ అవసరమైన వైద్య సదుపాయాలు లేవని తెలిపారు. కాబట్టి ప్రభుత్వమే ఉచిత సీటీ స్కాన్, ఎంఆర్ఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. పాత ఫ్లైఓవర్ స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం అవసరం ప్రమాదకరంగా మారిన పాత ఫ్లైఓవర్‌ను తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ నియంత్రణకు రోడ్ల విస్తరణ

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని, నాన్-లేఅవుట్ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు

## లక్ష్మీప్రణీత వివాహా వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



రాప్తాడు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

రాప్తాడు మండలం, ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన నీరుగంటి లక్ష్మీనారాయణ కుమార్తె లక్ష్మీప్రణీత ఢ వీరేష్ వివాహం గురువారం రోజున వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేతాజీ కాలనీ ఐసిడిఎస్ సెంటర్ నందు పోషణ పక్వాడ కార్యక్రమం




అనంత, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ ప్రాజెక్టు నేతాజీ కాలనీల సెంటర్ నందు ఐసిడిఎస్ కేంద్రం నందు శుక్రవారం రోజున పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిడిపిఓ అనురాధ సూపర్వైజర్లు హేమలత, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ పూల నిర్మల, హెల్పర్ షెహరాభి,తల్లులు, పాల్గొన్నారు. సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐసిడిఎస్ పరిధిలో చిన్నపిల్లలు, తల్లులు పోషక విలువలు ఎలా పెంచుకోవాలని తెలియజేశారు. పిల్లలతో ఎక్కువ సమయము అవ్వ,తాతలు, తల్లి,దండ్రులు గడపాలని, స్క్రీన్ సమయాన్ని ఫోన్ వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషక ఆహారం తీసుకోవాలని జంక్ ఫుడ్ లు మానివేయాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ నందు ఆట ఆధారిత విద్య ఉంటుందని కనుక ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను 3 నుండి 6 సంవత్సరాలు పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపాలని తెలియజేశారు.

## రాయలసీమ లిఫ్ట్‌పై గళమెత్తిన 'అనంత'



అనంతపురం ,ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు--సమాలోచన పేరుతో అనంతపురంలోని గుత్తిరోడ్డులో ఉన్న కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షత జిల్లా స్థాయి సదస్సు

రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆవశ్యకతతో పాటు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పుతో జరిగే ప్రయోజనాలు, ఇతర అంశాలపై చర్చించిన నేతలు

సమావేశానికి హాజరైన మాజీ మంత్రి, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాకే శైలజానాథ్, పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు, పీఏసీ, సీఈసీ, ఎస్ఈసీ సభ్యులు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, నగర, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతర నాయకులు

## జేసీ పవన్ రెడ్డి కలిసిన బండి పరశురామ్



శింగనమల, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డి నీ అయన నివాసం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లొ కలిసిన టీ యన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్ కలిసి వివిధ అంశాల పై చర్చించడం జరిగింది. ప్రత్యేకంగా శింగనమల నియోజకవర్గం గురించి అయన అడిగి తెలుసు కోవడం జరిగింది

## జనగణన పై రెండవ రోజు అధికారులకు శిక్షణ కార్యక్రమం



కూడేరు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం నందు శుక్రవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇన్చార్జి తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ జనగణన నూతన పద్ధతిపై సచివాలయ అధికారులు పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కల్పించారు. ఏప్రిల్ 16 నుండి 30 తేదీ వరకు జనగణన కార్యక్రమం నిర్వహించుకునే అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మే 1 వ తేదీ నుండి డిజిటల్ పద్ధతిలో జనగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జ్ తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.